క్లుప్తంగా

దశదిన కర్మకు మంత్రి సురేష్ ఆర్థికసాయం



సింగయ్య భార్యకు నగదు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

సింగరాయకొండ(మర్రిపూడి): సింగరాయకొండ మండలం శానంపూడి గ్రామం అరుంధతి నగర్‌కు చెందిన రావినూతల సింగయ్య అనారోగ్యంతో పది రోజుల క్రితం మరణించాడు. దశదినకర్మ నిర్వహణకు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని వైఎస్సార్ సీపీ నాయకుల ద్వారా తెలుసుకున్న మంత్రి ఆదిమూలపు సురేష్ సింగయ్య కుటుంబానికి రూ.20 వేలు ఆర్థిక సాయం చేశారు. సింగయ్య భార్య పుష్పకు గ్రామ వైఎస్సార్ సీపీ నాయకులు మాదాల శంకర్‌రావు నగదు అందజేశారు. రావినూతల అంకయ్య, బుల్లిగొర్ల మురళి, బుర్ర బుజ్జి, రావినూతల సుధాకర్, రావినూతల బ్రహ్మయ్య పాల్గొన్నారు.

మహా శివరాత్రికి ప్రత్యేక బస్సులు

కనిగిరి రూరల్: మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని శుక్ర, శనివారాల్లో కనిగిరి ఆర్టీసీ డిపో నుంచి ప్రత్యేక బస్సులు (సర్వీసులు) నడుపుతున్నట్లు డిపో మేనేజర్ బి. శ్రీమన్నారాయణ తెలిపారు. కనిగిరి నుంచి పామూరు, సీఎస్‌పురం భైరవకోన, మిట్టపాలెంకు 23 బస్సులు, కనిగిరి నుంచి పునుగోడుకు 2 బస్సులు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. కనిగిరి నుంచి పామూరు మీదుగా భైరవకోనకు రూ. 90, కనిగిరి నుంచి సీఎస్ పురం మీదుగా భైరవకోనకు రూ. 80, పామూరు నుంచి రూ. 60, సీఎస్‌పురం నుంచి రూ. 30, కోవిలంపాడు నుంచి రూ. 40, కనిగిరి నుంచి పునుగోడుకు రూ. 20 చార్జీలు ఉంటాయని చెప్పారు.

పొగాకు బ్యారన్ దగ్ధం

జరుగుమల్లి: మండల పరిధిలోని చిరికూరపాడు గ్రామంలో గురువారం సాయంత్రం నలదల రఘురామయ్య పొగాకు బ్యారన్ ప్రమాదవశాత్తు కాలిపోయింది. బ్యారన్ శుక్రవారం ఆరుదల కావాల్సి ఉండగా, బ్యారన్‌లోని గొట్టంపై పొగాకు కర్ర పడి మంటలు చెలరేగాయి. రైతు రఘురామయ్యకు రూ.5 లక్షల నష్టం వాటిల్లినట్లు టంగుటూరు అగ్నిమాపక సిబ్బంది అంచనా వేశారు.

మహిళా సాధికారతే ప్రభుత్వ ధ్యేయం

కనిగిరి రూరల్: మహిళా సాధికారతే ప్రభుత్వ ధ్యేయం అని వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ సతీమణి మంజు భార్గవి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని గురువారం వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్దన్ రెడ్డి స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని పారిశుద్ధ్య మహిళా కార్మికులకు చీరలు పంపిణీ చేసి, అనంతరం ఘనంగా సన్మానించారు. వైస్ చైర్మన్ పులి శాంతి, మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ సమాజంలో స్త్రీల పాత్ర అత్యంత కీలకమైనదిగా వివరించారు. వైస్ చైర్మన్ పులిశాంతి, పార్టీ రాష్ట్ర మహిళా కార్యదర్శి తమ్మినేని సుజాత, కమిషనర్ టీవీ రంగారావు, కౌన్సిలర్లు దాసరి పద్మ, పసుపులేటి దీప, రామనబోయిన ప్రశాంతి, దేవకి సత్యావతి, కోఆప్షన్ సభ్యులు ఎస్‌కే ఖాజా, పెన్నా ఏడుకొండలు, చింతం శ్రీను, జి. అబ్రహం లింకన్, కన్వీనర్లు నాగూర్‌బీ, భారతి, నాగమణి, షకీలా, మన్సూర్, మున్నా, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

నిధులు కేటాయించాలి

వెలిగండ్ల: వేసవి నివారణకు తగు చర్యలు చేపట్టాలి, రోడ్ల నిర్మాణాలకు నిధులు కేటాయించాలని జడ్పీటీసీల సంఘం జిల్లా అధ్యక్షులు గుంటక తిరుపతిరెడ్డి అన్నారు. గురువారం ఒంగోలులో జెడ్పీ సర్వసభ్య సమావేశం జరుగగా వెలిగండ్ల మండలంలో చేపట్టాల్సిన పనులు, వాటికి కేటాయించాల్సిన నిధుల గురించి మాట్లాడారు.

పేదల చెంతకే ప్రభుత్వ సేవలు

- మంత్రి ఆదిమూలపు సురేష్



పొందూరులో శిలాఫలకం ఆవిష్కరిస్తున్న మంత్రి ఆదిమూలపు సురేష్

టంగుటూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ, వలంటీర్ల వ్యవస్థ తీసుకొచ్చి ప్రజల చెంతనే ప్రభుత్వ సేవలు అందిస్తున్నారని వైఎస్సార్ సీపీ కొండపి ఇన్‌చార్జి, మంత్రి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. మండలంలోని పొందూరు గ్రామంలో రూ.88 లక్షలతో నూతనంగా నిర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రం, హెల్త్ సెంటర్లను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మంత్రి సురేష్ మాట్లాడుతూ.. పేదరిక నిర్మూలనకు జగనన్న అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ వెలుగులు నింపారాన్నారు. జగనన్న మహిళలకు పెద్ద పీట వేస్తూ చేయూత, అమ్మఒడి, సున్నా వడ్డీ, ఆసరా, స్త్రీనిధి తరతర పథకాలు అమలు చేస్తూ మహిళా పక్షపాతిగా నిలిచారన్నారు. టీడీపీ ఎమ్మెల్యేగా రెండు పర్యాయాలు గెలుపొందిన స్వామి దళిత కాలనీల్లో మౌలిక వసతులు కల్పించడంలోనూ విఫలమయ్యారని విమర్శించారు. పొందూరు - నిడమానూరు గ్రామాల మధ్య చెక్ డ్యామ్ నిర్మిస్తానని హామీ ఇచ్చారు.

ఎమ్మెల్యే స్వామిలా అక్రమాలు చేయలేదు

ఎమ్మెల్యే స్వామిలాగా తాను ఇసుక కుంభకోణం, నీరు చెట్టు నిధుల దోపిడీ, పేదల మరుగుదొడ్ల నిధులు దోచుకోలేదని మంత్రి నిప్పులు చెరిగారు. పేదలకు చిత్తశుద్ధితో సేవ చేశా కానీ ఎక్కడా అవినీతికి పాల్పడలేదన్నారు. అనంతరం పొందూరులోని చర్చిలో క్రిస్టియన్ ఎస్‌డీపీ మందిరంలో పాస్టర్లు కోటేశ్వరరావు, అశోక్‌తో కలిసి మంత్రి సురేష్ ప్రార్థనలో పాల్గొన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు చింతపల్లి హరిబాబు, ఎంపీపీ పటాపంజుల కోటేశ్వరమ్మ, జెడ్పీటీసీ మన్నం అరుణకుమారి, సూదనగుంట నారాయణరావు, వెజేండ్ల సుబ్బానాయుడు, ఏలూరి వంశీ, పరిటాల చక్రపాణి, మొండ్రు హనుమంతురావు, భీమవరపు అంకయ్య, రాయండ్ల వెంకట నారాయణ ముప్పరాజు వెంకట్రావు, పాటిపండ్ల అశోకు, కర్ణు హనుమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు ప్రత్యేక గుర్తింపు తెచ్చిన ఘనత జగనన్నదే



సింగరాయకొండలో మహిళా దినోత్సవంలో బాధితులకు న్యూట్రిషన్ ఇస్తున్న మంత్రి సురేష్

సింగరాయకొండ (మర్రిపూడి): ప్రభుత్వ పథకాల్లో మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి మహిళా లోకానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. మండల కేంద్రంలోని సోమరాజుపల్లి రైల్వే గేటు వద్ద గురువారం మదర్ ల్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో మంత్రి సురేష్ పాల్గొన్నారు.

మంత్రి సురేష్ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో పురుషులతో సమానంగా మహిళలు పోటీ పడుతున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ యనమల మాధవి, సంస్థ కోఆర్డినేటర్ కే నాగమణిని మంత్రి సురేష్ స్వయంగా సత్కరించారు. తరువాత ఎయిడ్స్ బాధితులకు న్యూట్రిషన్, చీరెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తన వంతుగా రూ.20 వేలను మంత్రి సురేష్ సంస్థకు ఆర్థిక సహాయం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్ రెడ్డి, యన్నాబత్తిన కార్తీక్, షేక్ పటేల్, షేక్ సలీంబాషా, షేక్ సుల్తాన్, సంస్థ పీడీ ఎస్ జయరావు, పీఎం షేక్ సందానిబాషా, సెక్రటరీ కె ప్రభాకర్, కోఆర్డినేటర్ ఏ సుభాషిణి, ఎం వెంకట్రావు, స్వాములు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రావూరి వెంకయ్యకు మంత్రి ఘన నివాళి



నివాళులర్పిస్తున్న మంత్రి సురేష్

టంగుటూరు: టంగుటూరు గ్రామానికి చెందిన రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ బొడపాటి అరుణమ్మ తండ్రి కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం నిర్వహించిన దశదిన కార్యక్రమంలో మంత్రి ఆదిమూలపు సురేష్ పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. సూదనగుంట నారాయణరావు, బొట్ల రామారావు, సామంతుల రవికుమార్‌రెడ్డి, రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ యనమల మాధవి, సొసైటీ డైరెక్టర్ వల్లంరెడ్డి రమణారెడ్డి, అనంతవరం సర్పంచి ఉప్పలపాటి శివరామరాజు తదితరులు పాల్గొన్నారు.

పొగాకు అత్యధిక ధర రూ.231

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రం పరిధిలో గురువారం నిర్వహించిన వేలంలో పొగాకు అత్యధిక ధర కేజీ రూ.231 పలికింది. వేలం ప్రక్రియను ఆర్‌ఎం లక్ష్మణరావు పరిశీలించి రైతులకు, కంపెనీ ప్రతినిధులకు సలహాలు సూచనలు అందించారు. దావగూడూరు, చింతలపాలెం గ్రామాలకు చెందిన రైతులు తెచ్చిన 27 బేళ్లు అమ్ముడయ్యాయి. కనిష్ఠ ధర రూ.229, సరాసరి ధర రూ.230 పలికిందని నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం



ఉచిత మందుల కిట్లను అందిస్తున్న చైర్మన్ గఫార్, కమిషనర్ టీవీ రంగారావు

కనిగిరి రూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పేద వర్గాలకు వరం లాంటిదని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలోని 5వ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమం గురువారం నిర్వహించారు. కమిషనర్ టీవీ రంగారావు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఆరోగ్య సురక్ష పథకంతో ఎందరికో మేలు జరుగుతున్నట్లు చెప్పారు. అవసరమైన వారికి కంటి అద్దాలను పంపిణీ చేశారు. కౌన్సిలర్ జాస్మిన్ షఫీ, ఏఎంసీ డైరెక్టర్ జమీలా రహిమాన్, ఖాదర్ జిలాని, గృహ సారథులు, నాగూర్‌బీ, భారతి, సమద్ పాల్గొన్నారు.

పేదల అభివృద్ధి కోసం సంక్షేమ పథకాలు



సీఎస్‌పురంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల



బొట్లగూడూరు నాయకులతో సమన్వయకర్త డాక్టర్ దద్దాల నారాయణయాదవ్

పామూరు: పేదల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా అర్హులైన పేదలందరికీ కులం, మతం, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ అన్నారు. బొట్లగూడూరులో గురువారం వైఎస్సార్ సీపీ నాయకులు, ఎంపీటీసీ పోలినేని శ్రీనివాసులు అధ్యక్షతన పార్టీ నాయకులు, కార్యకర్తలతో దద్దాల మాట్లాడారు. ప్రతి ఇంటికీ నవరత్నాల పథకాలతో రూ. 1 లక్ష నుంచి రూ.5 లక్షల పైగా లబ్ధిపొందారని, వారి హృదయాల్లో సీఎం జగన్ ఉన్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని గెలిపించి మరోమారు జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేసుకుందామన్నారు.

'సిద్ధం' సభ విజయవంతం చేయండి

మేదరమెట్ల వద్ద ఈనెల 10న నిర్వహించే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సిద్ధం సభను విజయవంతం చేయాలని సమన్వయకర్త దద్దాల నారాయణ యాదవ్ పిలుపునిచ్చారు. పెద్ద సంఖ్యలో ఉదయం 9 గంటలకల్లా బయలుదేరి మేదరమెట్ల సభకు చేరుకోవాలని పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ షేక్ చాంద్‌బాషా, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల సాయికిరణ్, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, గట్లా విజయభాస్కర్ రెడ్డి, అంబటి కొండారెడ్డి, ఎంపీటీసీ పోలినేని శ్రీనివాసులు, షేక్ హాజీగౌస్, జె.గోవిందయ్య, ఇర్రి క్రిష్టారెడ్డి, గుర్రం వెంకటేశ్వర్లు, గంధం భాస్కర్, సూరిపోగు మాల్యాద్రి, సింగిల్ విండో డైరెక్టర్ షేక్ సలీం, కె. మాల్యాద్రి రెడ్డి, ఎంపీటీ నాయబ, కె.వెంకటరత్నం పాల్గొన్నారు.

పార్టీకోసం కష్టపడేవారికి తగిన గుర్తింపు

సీఎస్‌పురం (పామూరు): ఈనెల 10వ తేదీన మేదరమెట్ల సమీపంలో నిర్వహించే సిద్ధం సభను విజయవంతం చేయాలని వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయం ఆవరణలో గురువారం ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, పార్టీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్యల అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. దద్దాల నారాయణయాదవ్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొనే సిద్ధం సభకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతంచేయాలన్నారు. ఎంపీపీ మూఢమంచు వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, పార్టీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, వెలిగండ్ల జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, వివిధ విభాగాల నేతలు బైరెడ్డి తిరుపతిరెడ్డి, ముడుమాల నారాయణరెడ్డి, నేతలు దుగ్గిరెడ్డి జయరెడ్డి, షేక్ బుజ్జి, బొర్రాజు రమణయ్య, పెరుగు సుబ్బరామయ్య, ఇండ్లా బాలయ్య, వాడా లక్ష్మిరెడ్డి, మూరం మొరార్జి, మేకల బాలు, చల్లా రాఘవులు, షేక్ గౌస్, అద్దంకి రమణయ్య, పందిళ్ల ఎల్లయ్య, అంబాల శేఖర్‌రెడ్డి, దుద్దుకూరి శ్రీనివాసులు, మితికాల గురవయ్య, యం.పెద్దన్న, పందిటి వెంగళరావు, యం.అటేలయ్య, ఎస్.ఆంథోని, చీర్లదిన్నె లక్ష్మీనారాయణ, వసంతకుమార్, దేవరాజ్, మిరియం వెంకటేశ్వర్లు, కె.వెంకటరత్నం, తోటా రమేష్, బోయిన లక్ష్మయ్య పాల్గొన్నారు.

'సిద్ధం' బైక్ యాత్ర విజయవంతం చేయాలి



సన్యాసిరావు బైక్‌పై సమన్వయకర్త డాక్టర్ దద్దాల, పక్కన నాయకులు

పామూరు: రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో 'సిద్ధం' పేరుతో నిర్వహించతలపెట్టిన బైక్ యాత్రను జయప్రదంగా పూర్తి చేయాలని వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ అన్నారు. శ్రీకాకుళానికి చెందిన సీఎం జగన్ అభిమాని సన్యాసిరావు చేపట్టిన యాత్ర గురువారం పామూరు చేరుకుంది. ఈసందర్భంగా సన్యాసిరావు పామూరులో పార్టీ సమన్వయకర్త డాక్టర్ దద్దాల నారాయణయాదవ్‌ను కలిసి వివరాలు వివరించారు. ఇప్పటివరకు రాష్ట్రంలో శ్రీకాకుళం మొదలుకుని మొత్తం 53 అసెంబ్లీల పరిధిలో బైక్‌పై ప్రయాణించి ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలను కలిసినట్లు, యాత్రలో పార్టీ పథకాలపై ప్రజలకు వివరిస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా పలవురు సన్యాసిరావుకు అభినందనలు తెలిపి మద్దతు ప్రకటించారు. ఏఎంసీ వైస్ చైర్మన్ చాంద్ బాషా, కల్లూరి రామిరెడ్డి, అంబటి కొండారెడ్డి, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల వెంకట సాయికిరణ్, ఇర్రి క్రిష్టారెడ్డి, గట్లా విజయబాస్కర్ రెడ్డి, పువ్వాడి రాంబాబు పాల్గొన్నారు.

శివరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రం అందజేత



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఇన్‌చార్జ్ దద్దాల, నాయకులు, ఆలయ కమిటీ

పామూరు: మండల కేంద్రమైన పామూరులోని శ్రీవల్లీ సమేత భుజంగేశ్వర ఆలయం, కట్టకిందపల్లె శ్యామలా సమేత మల్లేశ్వరస్వామి ఆలయాల్లో శుక్రవారం జరగనున్న మహాశివరాత్రి ఉత్సవాలకు హాజరుకావాలని వైఎస్సార్ సీపీ కనిగిరి సమన్వయకర్త డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్‌కు ఆయా కమిటీల నిర్వాహకులు గుర్రం వెంకటేశ్వర్లు, పశుపులేటి రఘురాం, ఆహ్వాన పత్రం అందజేశారు. గురువారం రామిరెడ్డి నివాసంలో ఉత్సవాల పత్రాలు, డైరీ ఆవిష్కరించారు. ఏఎంసీ వైస్ చైర్మన్ చాంద్‌బాషా, కల్లూరి రామిరెడ్డి, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల వెంకట సాయికిరణ్, పువ్వాడి రాంబాబు, ఇర్రి క్రిష్టారెడ్డి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, మిరియం రామారావు, జొన్నలగడ్డ గోవిందయ్య, కె.వెంకట రత్నం, పాలేటి ప్రేమ్ పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ జ్యోతమ్మకు ఘన నివాళి



చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న ఇన్‌చార్జ్ దద్దాల, నాయకులు

పామూరు: మండలంలోని తూర్పు కట్టకిందపల్లె మాజీ సర్పంచ్, వైఎస్సార్ సీపీ నాయకులు నీరుకట్టు జ్యోతమ్మ ఇటీవల మృతి చెందారు. ఈసందర్భంగా గురువారం నిర్వహించిన సంతాప కార్యక్రమంలో కనిగిరి సమన్వయకర్త డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్, జెడ్పీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి, కదిరి పార్థసారధి, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు పలువురు ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. నీరకట్టు హరిబాబు, అంబటి కొండారెడ్డి, గట్లా విజయభాస్కర్ రెడ్డి, ఎస్.మాల్యాద్రి, వెంకట్రావు, యం.అనంతరెడ్డి పాల్గొన్నారు.

సిద్ధం సభతో ప్రతిపక్షాలకు వణుకు పుట్టాలి



సిద్ధం సభపై మాట్లాడుతున్న మంత్రి సురేష్

సింగరాయకొండ (మర్రిపూడి): ప్రతిపక్షాల గుండెల్లో వణుకు పుట్టేలా ఆదివారం మేదరమెట్ల వద్ద సిద్ధం సభను 15 లక్షల మందితో భారీగా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు. సింగరాయకొండలోని గంజి కళ్యాణ మండపంలో గురువారం రాత్రి నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశంలో మాట్లాడారు. ఈ సభకు నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి మండలానికి 100 బస్సుల చొప్పున 600 బస్సులు ఏర్పాటు చేస్తున్నామని వైఎస్సార్‌సీపీ సానుభూతిపరులను తరలించే బాధ్యత నాయకులదేనని తెలిపారు. ఈ సభకు అన్ని నియోజకవర్గాల నుంచి ఆరువేల బస్సులు ఏర్పాటు చేస్తున్నామని భారీ స్టేజీ నిర్మిస్తున్నామని వివరించారు. టీడీపీ, జనసేన పొత్తు ఒన్ ప్లస్ ఒన్ కాదు ఒన్ మైనస్ ఒన్ జీరో అని ఎద్దేవా చేశారు. పవన్ కళ్యాణ్ ముమ్మాటికి వామనుడే అని విమర్శించారు. ఏ వ్యక్తి అయినా ప్రజా సేవ కోసం పార్టీ పెట్టాలని భావిస్తారని కాని పవన్‌కళ్యాణ్ లాగా టీడీపీ అధినేత చంద్రబాబు అధికారంలోకి రావటం కోసం పార్టీ పెట్టరని విమర్శించారు. పవన్‌కళ్యాణ్ కనుక ఎక్కడ పోటీ చేస్తాడో ప్రకటిస్తే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అతనిపై బలమైన అభ్యర్థిని పెట్టి ఓడిస్తాడన్న భయంతో చెప్పలేక పోతున్నాడని అపహాస్యం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, పల్లపోతు బాలకోటిరెడ్డి, ఆరికట్ల కోటిలింగం, బత్తిన మదన మనోహర్‌రావు, పొన్నలూరు జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు, నేతలు తన్నీరు సుబ్బారావు, పిల్లి తిరుపతిరెడ్డి, తాటికొండ రామచంద్రరావు, యనమల మాధవి, యన్నాబత్తిన చిన్నా, ఢాకా పిచ్చిరెడ్డి, రావూరి ప్రభావతి, షేక్ పటేల్, షేక్ సలీం బాషా, చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు, మలినేని వెంకటేశ్వర్లు, ఏపూరి శ్రీనివాసులు, పుట్టా వెంకట్రావు, సర్పంచ్ తాటిపర్తి వనజ, పామర్తి మాధవరావు పాల్గొన్నారు.

నేడు కాల భైరవ ఆలయంలో పూజలు

జరుగుమల్లి: మండల పరిధిలోని కె.బిట్రగుంటలో ప్రసన్న కాల భైరవ స్వామి ఆలయంలో మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా శుక్రవారం విశేష పూజలు నిర్వహిస్తున్నట్లు ట్రస్టు సభ్యులు తెలిపారు. తమిళనాడు నుంచి వచ్చిన ప్రత్యేక వేద పండితులతో శాంతి హోమం, మహా పూర్ణాహుతి నిర్వహిస్తున్నట్లు ఆలయ ఇన్‌చార్జి ఆంజనేయులు తెలిపారు. కుండా బాస్కరరెడ్డి, సునీత దంపతులు అన్న సంతర్పణ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

శివరాత్రికి ముస్తాబైన శైవ క్షేత్రాలు



పామూరులోని వల్లీసమేత భుజంగేశ్వరస్వామి ఆలయం



ప్రత్యేక విద్యుద్దీపాలంకరణలో నారాయణస్వామి రాజగోపురం

20 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరిక



పార్టీలో చేరిన నాయకులకు కండువాకప్పి ఆహ్వానిస్తున్న దద్దాల నారాయణ యాదవ్

పీసీపల్లి: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వెంటే ప్రజలంతా ఉన్నారని నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ అన్నారు. మండలంలోని తలకొండపాడు పంచాయతీ పరిధిలో బుధవారం రాత్రి పరిచయ కార్యక్రమం నిర్వహించారు. 20 కుటుంబాల వారు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. ఎంపీపీ అత్యాల జఘన్య, మండల కన్వీనర్ బొర్రారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు లక్ష్మీకాంతం, గ్రామపెద్దలు నెరకుర్తి బ్రహ్మయ్య చౌదరి, ఓకెరెడ్డి, శ్రీకాంత్ చౌదరి, మధుబాబు చౌదరి, రవి, సుబ్బారెడ్డి, బ్రహ్మరెడ్డి, కాకునూరి వెంకటేశ్వర్లు, కొండయ్య, ఎస్సీనాయకులు దేవదాసు, యేసురత్నం పాల్గొన్నారు.

ప్రతిభను వెలికితీసేందుకే టాలెంట్ టెస్ట్‌లు

వెలిగండ్ల: విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికితీసేందుకే టాలెంట్ టెస్టులు దోహదపడతాయని జెడ్పీటీసీ మాజీ సభ్యులు రామన తిరుపతిరెడ్డి అన్నారు. స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో గురువారం 5వ తరగతి విద్యార్థులకు మండల స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. గోకులం ప్రాథమిక పాఠశాలకు చెందిన ప్రథమ స్థానం పొందిన వై. వినోష్, ద్వితీయ స్థానం పొందిన నాగ అఖిల, కె. అగ్రహారం ప్రాథమిక పాఠశాల(జనరల్)కు చెందిన పి. శివ తృతీయ స్థానం పొందగా వారికి బహుమతులు అందజేశారు. దాతలు ఎలికా రమణయ్య, గజ్జల తిరుపతిరెడ్డి, గోపవరపు శ్రీనివాసులు, మల్లెబోయిన రమణయ్య, పి. మాధవరావు, యం. హరిబాబు, చేతల వెంకటరామయ్య, డి. రామిరెడ్డి, పవని వెంకటనాగ రవికుమార్‌లను ఎంపీడీఓ రామచంద్రరావు, ఎంఈఓలు దాసుప్రసాద్, హైస్కూల్ హెచ్‌ఎం బి. రాఘవాచారి అభినందించారు.

పరీక్ష సామగ్రి అందజేత

పామూరు: మండల కేంద్రమైన పామూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతూ వార్షిక పరీక్షలకు హాజరుకానున్న 177 మంది విద్యార్థులకు దాతలు ప్యాడ్స్, పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. దాత, వైఎస్సార్ సీపీ యువజన విభాగం కార్యవర్గ సభ్యులు ఇర్రి కృష్ణారెడ్డి రూ.27 వేల సొంత నిధులతో సమకూర్చిన పరీక్ష సామగ్రి ఎస్సై యం.సైదుబాబుతో కలిసి అందజేశారు. హెచ్‌ఎం రామస్వామి షేక్ చాంద్‌బాషా, యాదాల సాయికిరణ్, ఓగూరి తులసీ ఏడుకొండలు, షేక్ నాయబ్ రసూల్, మితికాల నారాయణ, సిద్దవటం అనేంద్ర, షేక్ కాలేషా పాల్గొన్నారు.